ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
శుక్రవారం 19, మే 2023 8 పేజీలు

## అనంతపేట్ గ్రామ చెరువుని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



అనంతపేట్ గ్రామ చెరువుని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :* నిర్మల్ మండలంలోని అనంతపేట్ గ్రామంలో గల చెరువుని గురువారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.



## జిల్లాలోని ప్రాజెక్టుల మరమ్మత్తులపై అలసత్వం.... వహించవద్దు

- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

వివరాలు 2 లో..

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* నిర్మల్ జిల్లాలో గల కడెం ప్రాజెక్టు, స్వర్ణ ప్రాజెక్టులకు సంబంధించి మరమ్మత్తు పనులపై సంబంధిత అధికారులు వెంటనే పూర్తిచేయాలని, అలసత్వం వహించవద్దని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో మాట్లాడుతూ పలు ప్రాజెక్టుల నీటి నిల్వల సామర్థ్యం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, డెడ్‌స్టోరేజీ గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఐకెపి విఓఏల సమ్మెపై ప్రభుత్వ.... ధోరణి వీడనాడాలి

- సమ్మె చేస్తున్న వీవోఏలపై అధికారుల బెదిరింపులు ఆపాలి
- మంచిర్యాల ఆర్డీవో ఆఫీస్ ముట్టడి మానవహారం
- సమ్మె చేస్తున్న సంఘాన్ని ప్రభుత్వం చర్చలకు పిలవాలి
- అనంతరం మంచిర్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయం అధికారికి వినతి పత్రం




వివరాలు 2 లో..



*మంచిర్యాల, ప్రభాతవార్త* తెలంగాణ ఐకేపివోఏ ఉద్యోగుల సంఘం (సిఐటియూ) ఆధ్వరనయంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల ఐబీ చౌరస్తాలో మానవ హారం చేసి అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేసి ధర్నా చేశారు అనంతరం ఆర్డీవో కార్యాలయం అధికారి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుంటాల కుమార్, దుర్గం రాములు ఐకేపి వీవోఏ(సీఐటియు) జిల్లా అధ్యక్ష కార్య దర్శులు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో 30 ఇండ్లుగా పని చేస్తు న్నాం,

## చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే.... కఠిన చర్యలు

2 లో..

జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్




*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త :* చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జ్యోతి కిరణ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

## జిల్లా వ్యాప్తంగా అసాంఘిక చర్యలకు కఠినంగా.. అడ్డుకట్ట

- జిల్లా రహదారులన్ని సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉండేలా చూడాలి
- రానున్న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

2 లో..



జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* గురువారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన నెల వారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు సర్కిల్ అధికారులు సబ్ డివిజన్ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన....... విద్య అందించేందుకు చర్యలు



-జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త* జిల్లా లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధికారుల సమ న్వయం తో ప్రత్యేక చర్యలు తీసు కోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాణ్యమైన ఫలితాల సాధనకు కృషి చేసి విద్యార్థులను ప్రోత్సాహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల కృషి మరువలేనిదని అన్నారు.

2లో...

# ఐకేపి వివోఏల సమ్మెపై ప్రభుత్వ ధోరణి విడనాడాలి

మంచిర్యాల, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వం మాత్రం మాకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు, ప్రస్తుతం మాకు నెలకు 3900/- గౌరవ వేతనంగా ఇస్తున్నారు. ఈ రోజు మేము అడిగే నాణ్యమైన డిమాండ్లు ముఖ్యంగా మమ్మల్ని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి, కనీస వేతనం 26,000/- చెల్లించాలి. అర్హులైన వివోఏలను సీపీలుగా ప్రమోట్ చేయాలి. పిఫ్, ఈఎస్ఐ 10లక్షలు ప్రమాదభీమ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలి. ఎన్నో ఏళ్ళుగా పనిచేసిన తగిన గుర్తింపు లేదు, కాని టార్గెట్స్ పేరుతో పని భారం ఎక్కువై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. లింగంపల్లి వెంకటేష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల వస్తువులపై నిత్యావసర సరుకుల పై, పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్‌పై అదిక ధరలు పెంచిన ప్రభుత్వం మాకు వేతనాలు పెంచక పోవడం చాలా దారుణం. గత 2నెలల క్రితం నుండే తెలంగాణ రాష్ట్ర మంత్రులకు సెర్ఫ్ సిఈఓ, అందరికి విన్నవించుకున్నాము, కాని ఎవరు



పట్టించుకోకపోవడంతో చివరిగా సమ్మెకి పిలుపు నివ్వడం జరిగింది. గత నెల నుండి సమ్మె జరుగు తున్న ప్రభు త్వం, మంత్రలు మాత్రం స్పందించడం లేదు, ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆగదు. ఇప్ప టికైన రాష్ట్ర ప్రభు త్వం మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని సమ్మె చేస్తున్న ఐకేపి వీవోఏ సీఐటియు సంఘాన్ని చర్చలకు పిలవాలని లేకపోతే రాబోయే రోజుల్లో ఆందో ళన పోరాటాలు చేసాత్మని దానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట. జైపూర్, భీమారం, చెన్నూర్ కోటపల్లి, మంద లాల సభ్యులు శారద, అనిత, లచ్చన్న, లక్ష్మీ రాజం, మల్లేష్, కళావతి, సత్యవతి, జ్యోతి, సువర్న, భాగ్యలక్ష్మీ, వినోద, సత్యవతి, లక్ష్మీ, సుజాత, వరలక్ష్మీ, రత్న, సుమలత, చంద్రకళ, తది తరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి** :జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో చదివి అత్యున్నత మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులను సత్కరించి, వారితో కలిసి కేక్ కట్ చేసి తాను స్వయంగా తయారు చేసిన బహుమతులు విద్యార్థులకు ప్రోత్సాహకంగా అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాణ్యమైన ఫలితాల సాధనకు కృషి చేసి విద్యా ర్థులను ప్రోత్సాహించిన ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల కృషి మరువలేనిదని అన్నారు. జిల్లాలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో మంచి ఆలోచనలకు మార్పు రావాలంటే ముందుగా వ్యక్తిగతంగా మార్పు మొదల వ్వాలని, ఈ క్రమంలో స్వచ్ఛ భారత్ కార్య క్రమంలో భాగంగా బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాగా మంచిర్యాలను తీర్చి దిద్దడంలో విజయం సాధిం చామని, ఇలాంటి విప్లవాత్మక మార్పు ఏదైనా విద్యార్థి దశ నుండి ప్రారంభమైతే యువత సన్మా ర్గంలో మంచి భవిష్యత్తు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పారి శుద్ధ్య నిర్వహణలో భాగంగా మున్సిపాలిటీలలో, పంచా యతీలలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేసి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ప్రతి ఇంటికి రెండు బుట్టలు ఇవ్వడం జరిగిందని, వీటిని సక్రమంగా వినియోగించేలా విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులు, ప్రజలను చైతన్యపరిచే కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. మార్చ్ నెలలో ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఇంటర్మీడియట్



విద్య అందించేందుకు అవినాష్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ కామర్స్ వారు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇక పై జరిగే ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలను పెద్దఎత్తున నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని నెల వారిగా విద్యార్థులను ప్రోత్సాహించేలా కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. అత్యుత్తమ ఫలితం సాధించడానికి విద్యార్థులు ప్రణాళికబద్ధంగా ఉపాధ్యాయుల సూచన మేరకు చదవాలని, మంచి ఫలితాలు సాధించిన వారికి భవిష్యత్తులో అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితానికి 10వ తరగతి తొలిమెట్టు మాత్రమేనని, ఇంకా సాధించవలసినవి ఎన్నో ఉంటాయని అనుకున్న లక్ష్యాలు సాధించే వరకు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం

## జిల్లాలోని ప్రాజెక్టుల మరమ్మత్తులపై

# అలసత్వం వహించవద్దు

### - జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి** :నిర్మల్ జిల్లాలో గల కడెం ప్రాజెక్టు, స్వర్ణ ప్రాజెక్టులకు సంబం ధించి మరమ్మత్తు పనులపై సంబ ంధిత అధికారులు వెంటనే పూర్తి చేయాలని, అలసత్వం వహించ వద్దని జిల్లా కలెక్టర్ వరు ణ్‌రెడ్డి అధికారులను ఆదే శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో మాట్లాడుతూ పలు ప్రాజెక్టుల నీటి నిల్వల సామర్థ్యం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, డెడ్‌స్టోరేజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు మరమ్మత్తు పనులలో అలసత్వం వహించవద్దని, రానున్నది వర్షాకాలం కావున ప్రారంభం ముందే ప్రతీ ప్రాజెక్టు మరమ్మత్తు పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

## అనంతపేట్ గ్రామ చెరువుని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి** :నిర్మల్ మండలం లోని అనం తపేట్ గ్రామం లో గల చెరువుని గురువారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అది.కారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మిషన్‌లైఫ్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామ చెరువు వద్ద పరిశుభ్రత చేపట్టారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వీటితోపాటు గ్రామంలోని పల్లె ప్రకృతివనం, నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల అశోక్, విజయ, గ్రామ పెద్ద మనుషుల పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అసాంఘిక చర్యలకు

# కఠినంగా అడ్డుకట్ట

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి** :గురువారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నెల వారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు సర్కిల్ అధికారులు సబ్ డివిజన్ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని ప్రతి వారం స్థానిక ఎస్‌హెచ్ లేదా సబ్ డివిజన్ అధికారి సందర్శిస్తూ ఉండాలని, జిల్లాలోని జాతీయ రహదారి అంతా సీసీటీవీ నిఘాలో వచ్చే విధంగా ప్రధానమైన కూడళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటా వాటిని పూర్తి స్థాయిలో నిరోధించేలా కృషి చేయాలని తెలిపారు. వచ్చే నెల 10 తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో దొంగలను పట్టుకున్న పట్టణ పోలీసులకు నగదు రివార్డును అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీలు వి ఉమేందర్, సీహెచ్ నాగేందర్ పి. శ్రీనివాస్ సీఐలు, ఎస్సైపాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి** :చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జ్యోతి కిరణ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలైన గుడుంబా, దేశీదారు వాడిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వీటిని నిర్మూలనకు జిల్లాలో రెండు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్న పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలుపవచ్చు అన్నారు. జిల్లాలో రైల్వే స్టేషన్, బస్టాండ్లు, గ్రామాల్లో రెక్కి నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మత్తు పదార్థాలను ప్రోత్సహించే వారిని ఉపేక్షించేది లేదని, వారు ఏ స్థాయి వారైనా చట్టరిత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యర్రకమంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, టాక్స్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ కరిముల్లఖాన్, డిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్ పవన్‌కుమార్, ఆసిఫాబాద్ ఎక్సైజ్ ఇన్స్‌స్పెక్టర్ మోసిన్ అలీ, కాగజ్‌నగర్ ఎక్సైజ్ ఇన్స్‌స్పెక్టర్ విలాస్ కుమార్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ సర్కిల్‌లోని ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయి ఆస్పత్రిగా మార్చాలని జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిస్థాయి ఆసుపత్రిగా మార్చాలని గురు వారం పెద్దపల్లి జిల్లా వైద్యాధి కారి ప్రమోద్ కుమార్‌కు బోయ వాల్మీకి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ వినతి పత్రం అందజేశారు. 12 గ్రామాల ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి పోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఎలిగేడు ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ 24 గంటల వైద్య సదుపాయాలు కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

## తెలంగాణ బీజేపీ ఓబీసీ సమ్మేళనంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా నాయకులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*





తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో గురువారం రోజున హైదరాబాద్‌లోని నాగోల్‌లో గల శుభం కన్వెన్షన్ హాల్‌లో సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు అలే భాస్కర్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీలపై చేస్తున్న అన్యాయాలపై బీజేపీ ప్రతినిధులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీలు సంఘటితమైతే తెలంగాణలో అధికారాన్ని సాధించవచ్చునని వారు పిలుపునిచ్చారు. నాయకులంతా బీసీలందరినీ ఏకం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నిర్మల్ జిల్లా ఇంచార్జి స్వామి యాదవ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, జిల్లా అధ్యక్షులు దడిగె భోజన్న, ప్రధాన కార్యదర్శి గోస్కుల మల్లేష్, ఖానాపూర్ బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడాల సుధాకర్, కానాపురం మండల ఉపాధ్యక్షులు ఏనుగందుల రవి, ఓబీసీ మోర్చా నిర్మల్ జిల్లా నాయకులు పవన్, చరణ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, పాతర్ల గణేష్, గజవారి గంగాదర్, పుప్పాల పవన్, అమృత నరేష్, గంగాధర్, సీనియర్ నాయకులు సాగర్, ఠాకూర్ సంతోష్‌సింగ్, సురేష్, మధులతోపాటు 200 మంది జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలలో జరిగే దోపిడిని అరికట్టాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



కడెం, దస్తురాబాద్, ఖానాపూర్ మండలంలో వరి కొనుగోలు సెంటర్లలో అధిక దోపిడిని అరికట్టాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి పార్టీ డిమాండ్ చేస్తుందని నాయకులు పాత్రికేయుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసి జిల్లా కమిటి సభ్యులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ వరి కొనుగోలు సెంటర్‌లో 40 కిలోల బ్యాగులో 42 కిలోలు కాంటచేస్తూ ఒక క్వింటాల్‌కు మూడు నుంచి 5 కిలోలు అదనంగా కాంట చేస్తున్నారని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు సెంటర్లకు వద్దు తీసుకువస్తే సెంటర్లలో కారణాలు చెబుతూ నిలువునా దోపిడి చేస్తున్నారన్నారు. రైస్ మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు కలిసి రైతాంగాన్ని నిట్టనిలువునా దోపిడి చేస్తున్నారన్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు రైతాంగానికి అవగాహన కల్పించడంలో విఫలం అయ్యారని, వెంటనే జిల్లా అధికార యంత్రాంగం అన్ని సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు భుక్యావిలాస్, నాయకులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ మండలంలోని విత్తన ఎరువుల డీలర్లతో సమీక్షా సమావేశం

*నిర్మల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లాలోని నిర్మల్ మండలంలో గల విత్తన, ఎరువుల డీలర్లతో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.నాగరాజు త్వరలో రాబోతున్న వానాకాలంలో రైతులకు అన్నివిధాలుగా, సౌకర్యవంతంగా ఉండడానికి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మల్ జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ మాట్లాడుతూ డీలర్లు అందరూ స్టాక్ నిలువబోర్డులను ఆరుబయట ప్రదర్శించాలని రైతులు కొనుగోలు చేసే వాటికి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, వాటి పంట వివరాలను లాట్ నంబర్లు గడువు తేదీలను నమోదుచేసి రైతులకు అందజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నకిలీ విత్తనాలు బీటీ త్రీ విత్తనాలు అమ్మే వ్యక్తులపై సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. ఎరువులు అమ్మే ప్రతీ డీలరు తప్పనిసరిగా ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులు అమ్మకాలు జరపాలని లేనిచో లైసెన్సులు రద్దుచేసి ఖాశాపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈసందర్భంగా హెచ్చరించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి పంట ముగిసే వరకు రశీదులను రిసిప్టులను భద్రపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విత్తన ఎరువుల డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## అనంతపేట్ గ్రామ చెరువుని పరిశీలించిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

నిర్మల్ మండలంలోని అనంతపేట్ గ్రామంలో గల చెరువుని గురువారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మిషన్‌లైఫ్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామ చెరువు వద్ద పరిశుభ్రత చేపట్టారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వీటితోపాటు గ్రామంలోని పల్లె ప్రకృతివనం, నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల అశోక్, విజయ, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలపై మన్మద్‌లో అవగాహన

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*

లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, మండలంలోని ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లతో చిరుధాన్యాలపై అవగాహన, వంటల పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. బాలింతలు, గర్భిణీలు, మహిళలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించినట్లు పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడాలని, మరిన్ని సూచనలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలోని దేగాం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో గోపాలకృష్ణరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ జాబ్‌కార్డు ఉన్నవారందరూ హాజరుకావాలన్నారు. సమయం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఉండాలని సూచించారు. ఉపాధిహామీ పనిచేసే కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భోజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ, జడ్పిటిసి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలంలోని వైకుంఠాపూర్ గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి అట్ల మహిపాల్ రెడ్డి, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలు ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమంని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నయ్య, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి చందు, ఆశా వర్కర్లు, సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్థులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కుంటాల గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను గురువారం స్థానిక సర్పంచ్ సమత వెంకటేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా తాటి శృతికి 12,500 రూపాయలు, డి.మార్తాండ రావుకు రూ.35000, తురాటి గజ్జారాంకు 50,000 రూపాయల సీఎం సహాయ నిధి నుంచి మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పీఎసీఎస్ చైర్మెన్ సట్ల గజ్జారాం, ఆర్‌బిఎస్ అధ్యక్షులు తాటి మహేష్, జుట్టు మమేంధర్, ఏఎంసీ డైరెక్టర్ బొంతల పోశెట్టి, సబ్బిడి గజేంధర్, కుమ్మరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# హాజీపూర్‌లో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించండి

-మంచిర్యాల జిల్లా అధ్యక్షులు

కుంభాల రాజేష్

బెల్లంపల్లి, ప్రభాతవార్త

హాజీపూర్ మండల కేంద్రంలో తెలంగాణ మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు, హాజీపూర్ మండల తహసిల్దార్‌కు మెమోరండం అందజేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం కోసం సాధ్యనమైనంత తొందరలోనే ఇవ్వడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తుందని అన్నారు. హాజీపూర్ మండలంలో వివిధ గ్రామాల నుండి మాల మహానాడు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధుకర్, మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి మల్లన్న, కార్యదర్శి ఎరుకల నర్సింగ్, ఆసాది ప్రవీణ్, మామిడి రమేష్, దామెర దినేష్, సోగాల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల భద్రత అవగాహన సదస్సు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



జియం సేఫ్టీ గురువయ్య ఆదేశాల అనుసారం గురువారం బెల్లంపల్లి రీజియన్ జియం సేఫ్టీ జాన్ ఆనంద్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని ఆర్కే పి ఓసిపిలో వాహనాల పై భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఓపెన్ కాస్ట్ మైన్స్‌లో లైట్ మోటారు వాహనాలు వాటి కదలిక(ఎల్‌యువి/ ఎంయువి)లు ఉద్యోగుల రవాణా కోసం ఇతర వాహనాల పై భద్రత అవగాహన పక్షోత్సవాలను సింగరేణి వ్యాప్తంగా అన్ని ఓపెన్ కాస్ట్ గనులలో ఈ నెల 17వ తేది నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే గడిచిన 10 సంవత్సరాలలో 64 మరణాలు సంభవించడం జరిగింది అని అందులో 30 ఓపెన్ కాస్ట్‌లలో జరిగాయని వారు అన్నారు. సింగరేణి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఎస్.ఓ.పి.లు చదువుతూ ఆపరేటర్లు, డ్రైవర్లు అప్రమత్తంగా పనిచేస్తూ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పరధ్యానంలో ఉండరాదని వారు సూచించారు. అలాగే ఓపెన్ కాస్ట్‌లలో ప్రత్యేకమైన హాల్ రోడ్డు తయారు చేసుకుని వాహనాలు నడవడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఓ.సి.పి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.గోవిందరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, టిబిజికెఎస్ పిట్ సెక్రటరి రాజ్ కుమార్, డిజియం సేఫ్టీ ఈఅండ్‌యం(ఐఎస్‌ఓ) రామానందం తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ లయన్ మధుసూదన్ రెడ్డి

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి లయన్ వి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సహాయ సహకారాలతో మంచిర్యాల జిల్లాలోని దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని ఈ నెల 20,21 వ తేది శని, ఆదివారాలలో మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉదయం 10 నుండి నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా ఆర్డీనరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో సంవత్సరం పాటు సగం ధరకే ప్రయాణించవచ్చని ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలసినదిగా జిల్లాలోని దివ్యాంగులకు విజ్ఞప్తి చేశారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

నస్పూర్, ప్రభాతవార్త



రక్తదానం చేసి ప్రతి ఒక్కరు ప్రాణదాతలు కావలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. గురువారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ నస్పూర్ తహసిల్దార్ కార్యాల సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ శిబిరంలో 60 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దాసరి వేణు, తహసిల్దార్ జ్యోతి, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ అసంపల్లి ప్రభాకర్, కమిషనర్ తన్నీరు రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

దండేపల్లి, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది గురువారం రెవెన్యూ డిపార్ట్‌మెంట్, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 55 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హనుమంతరావు మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న వారికి ప్రమాదంలో గాయపడ్డ వారికి రక్తం అత్యవసరంగా ఉంటుంది కాబట్టి వారి కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న బూద గ్రామంలో ఎద్దుల బండ్ల పరుగు పందెం పోటీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం చిన్న బూద గ్రామంలో ఎద్దుల బండ్ల పరుగు పందెలను ముత్తే అనిల్ రైతుల టీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నాతరి స్వామి గ్రామ పెద్దలు తొంగల మల్లేష్, దోల్కసి సత్తయ్య, సుంకరి విగ్నేష్, బియ్యాల సత్తయ్యలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఇందులో మంచిర్యాల జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 8 మంది రైతులు వారి ఎద్దుల బండ్లతో ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఇందులో మొదటి విజేతగా మంచిర్యాల జిల్లా మంచిర్యాలలోని ముత్యూరి శ్రీనివాస్, రెండవ విజేతగా మందమర్రి మండలం పొన్నారం గ్రామ యువ రైతు పెంచాల లక్ష్మణ్, మూడవ విజేతగా తాండూర్ మండలం అచలాపూర్ గ్రామ యువరైతు పుష్పాల నారాయణ విజేతగా నిలవడం జరిగింది. వీరికి బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి, గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి వారికి ప్రైజ్‌మనీ ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి 5500, రెండవ బహుమతి 3500, మూడవ బహుమతి 2500, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు జంగపల్లి రాజారామ్, తొంగల శేఖర్, బామాండ్లపెల్లి బానేష్, నాతరి హరిప్రసాద్, ఎంబడి మహేందర్, బండి లక్ష్మణ్, కనుకుంట్ల రాజేష్, వెంకట్ యాదవ్, ఖాలిల్, సమ్మిరెడ్డి, మనోహర్, శేఖర్, జూపల్లి రాజ్‌కుమార్, రైతులు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## మంచిర్యాల పట్టణంలో రఘున్న అంబలి ప్రారంభం

మంచిర్యాల, ప్రభాతవార్త



రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల పట్టణంలోని అర్చన్ టెక్స్ చౌరస్తా క్వాలిటీ బేకరీ ముందు రఘున్న అంబలి కేంద్రాన్ని బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ప్రారంభించారు. మండే ఎండల్లో వివిధ ప్రాంతాల నుండి పట్టణానికి వివిధ పనుల నిమిత్తం మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఎండ నుండి ఉపశమనం కల్పించడానికి సేవ కార్యక్రమంలో భాగంగా అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, రజనీష్ జైన్, మోటపలుకుల తిరుపతి, రంగశ్రీశైలం, ఆకుల సంతోష్, రాకేష్ రెన్వా, సాతిని రాజు, రెడ్డిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మందమర్రి పట్టణ కమిటీ ఎన్నిక

-పట్టణ అధ్యక్షునిగా జక్కుల సమ్మయ్య

మందమర్రి, ప్రభాతవార్త




గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలంగాణ తెలుగుదేశం పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బి.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణ కమిటీ ప్రకటన చేశారు పట్టణ అధ్యక్షులుగా జక్కుల సమ్మయ్యను రెండోసారి నియమించడం జరిగింది. మున్సిపల్ ఇంచార్జి ముల్కల లక్ష్మీరాజ్యం, ఉపాధ్యక్షుడు వడ్లాల సత్యనారాయణ, కరెడ తిరుపతి, బోర్లకుంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కారం రాజు, ఎదులవురం సురేష్, అధికార ప్రతినిధిగా గోలేటి సురేందర్, ప్రచార కార్యదర్శిగా సెగ్గెమ్ రవికుమార్, ప్రధాన సహాయక కార్యదర్శిగా పిల్లి శంకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా జమాల్పూర్ సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శశిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసాల సంపత్, మహిళా మున్సిపల్ ఇంచార్జ్ జయ, సీనియర్ నాయకులు చాట్లపల్లి రాజేష్, ఉపాధ్యక్షురాలు సువర్ణ, సంధ్య, కవిత, రాజమణి, మమత, పద్మ, రజిత, రసూల్, హసీనా, పాసికంటి హరి, తిరుపతి, శశి, చోటు తదితరులు పాల్గొన్నారు.

# వరిలో తడి,పొడి సాగు విధానం మేలు

**- జిల్లా వ్యసాయాధికారి శ్రీనివాస్‌రావు**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా వరిసాగులో నీటి సామర్థ్య యాజమాన్య పద్ధతులు పాటించడం ఎంతో అవసరమని, మిథేన్ కాలుష్య నివారణకు తడి, పొడి సాగు విధానం ఎంతో మేలు కలుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని కోసిని, వంజిరి రైతువేదికల్లో కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్స్ (సీసీఎక్స్) హైదరాబాద్ వారి సహకారంతో రూరల్ అవర్‌నెస్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో వరి పంటలో తడి,పొడి సాగు విధానంపై జిల్లా వ్యసాయాధికారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం వల్ల వ్యవసాయంలో నీటి సామర్థ్య యాజమాన్య పరిస్థితులను పాటించడం ఎంతో అవసరమని రైతులు తడి,పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వలన వరి పంట వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెందిన బలమైన గాలులకు కింద పడిపోకుండా ఉంటుందని , దిగుబడి కూడా అధికంగా వస్తుందని అన్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి సీసీఎక్స్ కన్సలెంట్ డాక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ తడి,పొడి పద్ధతిలో వరిసాగు చేస్తే లాభాదాయకంగా ఉంటుందని అన్నారు.



తడి,పొడి విధానం అమలు పద్ధతి, పాటించవల్సిన జాగ్రత్తలు, ప్రయోజనాలపై రైతులకు వివరించారు. సీసీఎక్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో అభినందనీమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు మిలింద్‌కుమార్, రాజుల నాయుడు, ఏఓలు జి. రామకృష్ణ, ఖాదర్ హుస్సేన్, ఆయా మండలాల ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# తప్పుడు మరణ ధృవీకరణ పత్రంపై విచారణ

*కౌటాల , ప్రభాతవార్త :*



మండలంలోని గుడ్లబోరి గ్రామ పంచాయతీ వైగం గ్రామానికి చెందిన చౌదరి నానాజీ మరణ ధృవీకరణ పత్రంపై గత నాలుగు సంవత్సరాలుగా విచారణ జరుగుతున్నాయి. గురువారం కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ మరణ ధృవీకరణ పత్రంపై సమగ్ర విచారణ జరిపారు. అప్పటి కార్యదర్శి జలంధర్ తప్పుడు మరణ ధృవీకరణ పత్రం ఇచ్చారని వ్యవసాయశాఖ అధికారులు, నానానాజీ కుటుంబ సభ్యులు రైతుభీమా కోసం దరఖాస్తు చేసుకోగా దానిని నిలిపివేశారు. దీంతో నానాజీ కుటుంబ సభ్యులు వ్యవసాయ అధికారులపై సిర్పూర్ (టి) హైకోర్టులలో కేసులు వేశారు. ఈ ధృవీకరణ పత్రంపై డిఎల్‌పిఓ , రెవెన్యూ అధికారులు పలుమార్లు విచారణలు జరిపి నివేదికలు ఉన్నాతాధికారులకు అందించారు. తాజాగా ఆర్డీవో రాజేశ్వర్ ధృవీకరణ పత్రంపై పలు కోణాల్లో విచారణ జరిపారు. ఇందులో వైగాం గ్రామానికి చెందిన చౌదరి నానాజీ 16 జూలై 2018 రోజున మరణించినట్లు ఆయన విచారణలో తేలింది. కాగా మరణ ధృవీకరణ పత్రం మాత్రం 17 ఆగస్టు 2018లో మరణించినట్లు కార్యదర్శి జలందర్ ధృవీకరణ పత్రం అందించారు. ఇందులో 17వ ఆగస్టు 2018న నానాజీ మరణించినట్లు 18వ తేదీ నానాజీ కుటుంభీకులు మరణ ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసినట్లు, 19 ఆగస్టు 2018 రోజున పంచాయతీ కార్యదర్శి జలంధర్ పంచాయతీ రిజిస్ట్రార్‌లో మరణ ధృవీకరణ రిజిస్ట్రేషన్ నమోదు చేశారు. అయితే 19 ఆగస్టు 2018 ఆదివారం వచ్చింది. మరణ ధృవీకరణ పత్రం 19అక్టోబర్ 2018 రోజున బధిత కుటుంభీకులకు అందించినట్లు రికార్డులో ఉంది. 2018 అక్టోబర్ 19 రోజు దసరా పండుగ వచ్చింది. దసరా పండుగ రోజు జగిత్యాల పట్టణంలో నివాసముండే కార్యదర్శి జలంధర్ మరణ ధృవీకరణ పత్రం ఎలా వచ్చి ఇస్తారని ఆర్డీవో రాజేశ్వర్ కార్యదర్శిని ప్రశ్నించారు. మరణ ధృవీకరణ పత్రంలో సాక్షులుగా ఉంచిన బడికే బహుజకి చదువు రాదు కానీ రిజిస్టర్‌లో అతను సంతకం చేసినట్లు ఉంది. బహుజిని ఆర్డీవో తిరిగి సంతకం చేయమని అడగగా తాను చదువుకోలేదని ఎక్కడైనా వేలిముద్ర వేస్తానని ఆయన తెలిపారు. ఇందులో సాక్షులుగా ఉన్నటువంటి బడికే భరత్ ఎల్ములె పత్రు సాహరే బాబన్‌లను సంతకాల విషయమైన ఆర్డీవో విచారించగా మృతుడు నానాజీ కొడుకు మా నాన్న చనిపోయాడు డెత్ సర్టిఫికెట్ కోసం సాక్షుల సంతకం కావాలని అంటే మేమే పెట్టాము కానీ ఎప్పుడూ చనిపోయింది మాకు చెప్పలేదని చదువు మాకు రాదని సాక్షులు ఆర్డీవో ముందు తెలిపారు. మరణ ధృవీకరణ రిజిస్ట్రేషన్ ఆదివారం చేయడం, ధృవీకరణ పత్రం దసరా పండుగ రోజు ఇవ్వడం, అంగన్‌వాడీ రిజిస్టర్‌లో 16 జూలై 2018 రోజున మరణించినట్లు ఉండడం వీటన్నిటిని బట్టి చూస్తే కార్యదర్శి జలంధర్ తప్పుడు మరణ ధృవీకరణ పత్రం మంజూరు చేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆర్డీవో సాక్షులను, గ్రామ పెద్దలను పూర్తి సమాచారం అడిగి సేకరించారు. పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు ఆర్డీవో రాజేశ్వర్ తెలిపారు.

# ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో సిర్పూర్ పేపర్ మిల్స్ ప్రతినిధులు కుటుంబ సభ్యులు మరియు మైలారం మురళీ దపంతులు రుద్రాభిషేకం చేశారు. మాస శివరాత్రి సందర్భంగా ఉదయం వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో వారిచే రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ రాజేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.



కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాగజ్‌నరగ్ టౌన్, ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్, రిక్షా కాలనీ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ టౌన్ ఏఇ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ ప్రాంతంలో విద్యుత్ తీగలుక అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేత

*మందమర్రి, ప్రభాతవార్త*



గురువారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ డిపెండెంట్లు 10 మందికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1555 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జియం ఏ.రాజేశ్వర్ రెడ్డి, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డివైపిఎం సత్యబోస్, యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

# అక్రమంగా కార్టర్‌లో ఉంటున్న వారిపై చర్యలు తప్పవు

*మందమర్రి, ప్రభాతవార్త*

మందమర్రి ఏరియాలో గల కంపెనీ క్వాటర్లలో కొంతమంది వ్యక్తులు తాళాలను పగలగొట్టి చొరబడుతున్నారని వారందరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనతో తెలియజేసింది. స్థానిక మూడో జూన్‌లో సింగరేణి కార్మికునికి కేటాయించిన క్వార్టర్లు ఒక ప్రైవేటు వ్యక్తి తాళం పగలగొట్టి చొరబడ్డారని అతనిని ఖాళి చేయించడానికి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఇప్పటివరకు సింగరేణి క్వాటర్‌లో అక్రమంగా నివసిస్తున్న వారు కానీ ఇకపైన అక్రమంగా తాళాలు పగలగొట్టి చొరబడాలనుకునే వారు కూడా సింగరేణి సంస్థ తీసుకునే చట్టపరమైన చర్యలకు బాద్యులవుతారని సింగరేణి సంస్థ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసింది.

# క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



క్రీడాకారులు విద్యతో పాటు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఎంపీపీ పోటే శోభాబాయి సాయినాథ్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం కప్ పోరులో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇంద్రవెల్లి సర్పంచ్ కొరెంగ గాంధారి సుంకట్ రవ్, ఎంపీడీఓ పుష్పలత, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సిపిఐ నాయకులు

**- తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారు**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి, మండేపల్లి రాళ్లపేట, కట్కూర్ గ్రామాలలో ఉన్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఐ నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు అవుతున్నా ఎక్కడి ధాన్యం అక్కడే కుప్పలుగా పడి ఉన్నాయని పేర్కొన్నారు. లారీల కొరతతో ధాన్యం కొనుగోలు జరగడం లేదని ఆరోపించారు. కొనుగోలు అయినా ధాన్యాన్ని రైస్‌మిల్లు యజమానులు దించుకోకపోవడంతో లారీలు రైస్‌మిల్లుల్లో ఉండిపోతున్నాయని అన్నారు. లారీ యజమానులు ఒక్కొక్క బస్తాకు రెండు రూపాయలు ఇవ్వాలని రైతులను వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులను అడ్డగోలుగా దోచుకోవడానికి తేమ, పొల్లు, తరుగు పేరుతో క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీసుకుంటూ లక్షల లాభాలు గడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో కొనుగోలు జరిగితే రైతులకు నష్టం వాటిల్లదని, తొందరగా కొనుగోలు జరిగేట్లు జిల్లా అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ పనులు మళ్లీ మొదలయ్యే తరుణంలో రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందుల కోసం అప్పులు చేయాల్సి వస్తుందని దీన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. ప్రభుత్వం, రైస్ మిల్లు యజమానులు కుమ్మక్కై, రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు త్వరితగతిన జిరగేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, సిపిఐ నాయకులు సోమ నాగరాజు, చంద్రం, మల్లయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

**- ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టిసారించాలని ఎంపీపీ పడగల మానస అన్నారు. తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లి రైతు వేదికలో క్లస్టర్ పరిధిలో ఉన్న ఆరు గ్రామాల రైతులకు ప్రత్యామ్నాయ పంటల గూర్చి, ఆయిల్ ఫామ్ సాగుపై గురువారం రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఎంపీపీ పడగల మానస హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వాణిజ్య పంటలైన ఆయిల్ ఫామ్‌పై ప్రత్యేక దృష్టితో పాటు ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు సబ్సీడీ అందిస్తూ ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ క్లస్టర్ పరిధిలో గల రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టిసారించాలని సూచించారు. అనంతరం బద్దనపల్లి క్లస్టర్ పరిధిలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు కొక్కిరాల సత్యనారాయణరావు, పన్యాల విఠల రెడ్డిలను ఎంపీపీ పడగల మానస, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సత్కరించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ఆయిల్ ఫామ్‌పై దృష్టిసారించాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజిరెడ్డి, ఎంపిటిసి చిలువేరు



ప్రసూన, సర్పంచ్ ఆనందరావు, ఏవో సందీప్, ఆగంరావు, ఏఈవోలు, వివిధ గ్రామాల నాయకులు రైతు సోదరులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచున పెద్ద కాల్వ కల్వర్టు

**-శిధిలావస్థకు చేరిన బేస్మీట్**

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



నిజాం కాలంనాడు నిర్మించిన మానేరు పెద్దకాల్వ కల్వర్టు ప్రమాద స్థితికి చేరుకుంది. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టునుండి పెద్ద కాల్వ ద్వారా పేనమడుగు రిజర్వాయరు నుండి సింగ సముద్రంలోకి వెళ్ళే ప్రధానమైన పెద్ద కాల్వ ఎప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పెద్ద కాల్వ ఇరువైపుల పంట పొలాలు ఉండడంతో పాటు ఇటు వైపునే ఉన్న తాళ్ళ ఎల్లమ్మ ఆలయం ఉన్నందున, నిత్యం ఎంతో రైతులతో పాటు ప్రజలు వెళుతుంటారు. ఇదే దారి వెంట కాలి నడకతో పాటు వహానాలు సైతం నిత్యం తిరుగుతుంటాయి. మల్లారెడ్డిపేట, గంభీరావుపేట ప్రజలకు రహదారి అయిన ఈ రోడ్డుపై మార్గం ప్రమాదపు అంచులకు చేరుకుంది. కాగా ఇదే దారిలో నిర్మిస్తున్న మల్లారెడ్డిపేట బ్రిడ్జి నిర్మానం పనులు జరుగుతున్నందున అక్కడక భారి వహనాలు వస్తున్నాయి. ఈ దారివెంట వచ్చే వాహన చోదకులు కాల్వ ఎప్పుడు కూలుతుందోనని భయబ్రాంతులకు గురువుతున్నారు. కల్వర్టు అడుగు భాగాన ఇరువైపులా కట్టడాలు తొలిగిపోవండంతో ఎప్పుడు ఈ బ్రిడ్జి కుంగిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు జరుగకముందే క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించి పున: నిర్మాణ పనులు చేపట్టలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిపి వంగ కరుణ**

*గంభీరావుపేట, ప్రభాత వార్త :*



శిక్షణ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి వంగ కరుణ పిలుపు నిచ్చారు. గురు వారం గంభీరావుపేట మండలం నర్మాల, లింగన్నపేట గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషిన్, బ్యూటిషీయన్ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు ఉన్నందునా ప్రతి ఒక్కరూ శ్రద్ధగా శిక్షణ తీసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. ఈ శిక్షణ 45రోజుల పాటు ఉంటుందని తెలిపారు. 7వ తరగతి పాసైనవారు. కుట్టు మిషన్ శిక్షణకు అర్హులని, పదవ తరగతి పాసైనవారు బ్యూటిషియన్ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ పూర్తి అనంతరం సర్టిఫికెట్‌లు అందజేయబడుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎడబోయిన రాజు, ఎంపిటిసి బాలమణి, బిందె రేణుక, ఉపసర్పంచ్ పురం శోభరాణి, ఐసిడిఎస్ సుపర్‌వైజర్ పద్మజ లతోపాటు కిషోర్ బాలికలు, ఆయాగ్రామల అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పొందాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



మహిళలు స్వయం ఉపాధి ఆవకాశాలు పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. గురువారం గీతనగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ఉచిత శిక్షణ కట్టుమిషన్, బ్యూటిషన్ తరగతులను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సాధికారతకు ప్రాధాన్యమిస్తు మహిళల రక్షణకై ఆరోగ్యానికి ఆర్థిక అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, డిస్టిక్ ఉమెన్ ఎంపైర్మెంట్ హబ్ కో ఆర్డినేటర్ రోజా ,సిడిపిఓ అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న సిరిసిల్లలో మ్యూజికల్ కాన్సెప్ట్

*సిరిసిల్ల టౌన్, మే 18, ప్రభాతవార్త :*

ఈ నెల సిరిసిల్ల మినీ స్టేడియంలో బిఫోర్ మ్యూజికల్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖ గాయని, గాయకులు హాజరై అలరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతి, యువకులతో పాటు కుటుంబ సభ్యులు వచ్చేలా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమలో పాల్గొనేవారు బుక్ మై షో ద్వారా టికెట్‌లను పొందాలని, ఇందులో వివిఐపి, ప్యామిలీలకు విడివిడిగా కేటాయించినట్లు తెలిపారు. అలాగే టికెట్లు కావాల్సిన వారు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా స్టాల్ ఏర్పాటు చేశామని, గోపాల్‌నగర్ చౌరస్తా వద్ద రాజు పాన్‌షాపు దగ్గర టికెట్లు లబిస్తాయని తెలిపారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు వినియోగించుకోవాలి

**- ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాటా ్లడుతూ ఉచిత కుట్టు శిక్షణను మహిళలు వినియోగించుకోవాలని కోరారు. మహిళలకు 45 రోజులు కుట్టు శిక్షణను నేర్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి సుష్మ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడిగా ఎడ్ల తిరుపతి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడిగా ఎడ్ల తిరుపతిని నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్‌గౌడ్ ఎడ్ల తిరుపతికి నియామకపత్రాన్ని గురువారం అందజేశారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు ఇరుగు రాధకృష్ణ సాయి ఆదేశానుసారం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అనుమతితో నియామకం చేసినట్లు భరత్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ యూత్ అధ్యక్షుడిగా నియామకమైన తిరుపతికి పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మునిగెల రాజు, ఆరెపల్లి బాలు, పయ్యావుల శ్రీనివాస్, నాగరాజు, శ్యామ్, సోమేందర్, భాను తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిభిరం ప్రారంభం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



పట్టణంలోని 11వార్డులో కంటి వెలుగు శిభిరం గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం రెండవ విడుతలో అందరికి పరీక్షలు నిర్వహించి, అద్దలు, మందులు అందజేయడం జరుగుతుందని అన్నారు. వారం రోజుల పాటు వైద్య శిభిరం ఉంటుందని వార్డు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ ఒగ్గు ఉమ రాజేశం, వైద్యురాలు రజిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్‌లేన్‌లో ఫుట్‌పాత్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మెన్

**- రూ.2 కోట్ల నిధులు మంజూరు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని డాక్టర్స్ లేన్‌లోని ఫుట్‌పాత్ నిర్మాణ పనులను గురువారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ సంబంధిత అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత అతి తక్కువ కాలంలోనే నిర్మల్ పట్టణం రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అంబేద్కర్ చౌక్ నుంచి డాక్టర్స్ లేన్స్ గాజుల్‌పేట్ చౌరస్తా వరకు ఇరువైపులా ఫుట్‌పాత్ నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం రోజు సాయంత్రం అంబేద్కర్ చౌక్ నుంచి డాక్టర్స్ లేన్‌లోని తిరుమల థియేటర్ వరకు ఫుట్‌పాత్ నిర్మాణ పనుల గూర్చి సంబంధిత అధికారులతో కలిసి కాలినడకన తిరుగుతూ మెదర్‌మెంట్స్, మార్కింగ్ పనులను పరిశీలించారు. ఇప్పటికే డాక్టర్స్ లేన్‌లో ఒకవైపు పనులు కొనసాగుతున్నాయని, డాక్టర్లు



సహకరిస్తున్నారని అన్నారు. అత్యంత సుందరంగా ఇరువైపుల విశాలంగా పాదా చారులకు ప్రజానీకానికి సౌకర్యవంతంగా మారనుందని పేర్కొన్నారు. డాక్టర్లు, ప్రజలందరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ మాసంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చేది ఉందన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో నిధులు మంజూరు చేయించి 42 వార్డుల్లో మురుగునీటి నాళాలు, సీసీ రోడ్లు, కల్వర్టులు, తదితర అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. కమీషనర్ సివి ఎన్ రాజు, డిఈ నాగేశ్వర్‌రావు, టిపిఓ సుమలత, టిపిఎస్ నవీన్, ఏఈ హరిభూషన్, కౌన్సిలర్ విప్ నేరెళ్ల వేణు, ముజాయిద్ చౌస్, కత్తి సుధాకర్, నాయకులు సంబంధిత మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ప్రమాదకరంగా రవాణా మార్గం, ముందస్తూ చర్యలేవి

**పట్టించుకోని పాలకులు, అధికార యంత్రాంగం**

వేమనపల్లి, ప్రభాతవార్త



గత సంవత్సరం వర్షకాలంలో నీటి ఉధృత ప్రవాహానికి మంచిర్యాల జిల్లా లోని, చెన్నూర్-నీల్వాయి ప్రధాన రహదారి మార్గమధ్యలో మల్లంపేట సమీపంలో రోడ్డు కింద పెద్ద సొరంగం ఏర్పడి రోడ్డు ప్రమాదకరంగా మారింది. మళ్ళీ ఈ ఏడాది వర్షకాలం సమీపిస్తున్న ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పాలకులు అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదు. ఇదే సమస్యపై గతంలో అప్పటి ఎస్.ఐ కి స్థానికులు వన్నవిస్తే ప్రమాదకరమైన స్థలంలో రాత్రి వేళ ప్రయాణికులు గుర్తుపట్టేలా తాత్కాలికంగా సూచిక బోర్డులు, రాళ్లను పెట్టారు. ఈ వర్షకాలంలో ఆ సొరంగం వద్ద ప్రమాదం అలాగే వాహదారుల రవాణా సౌకర్యాలకు అంతరాయలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇక అఇకార యంత్రాంగం ముందస్తు చర్యలు ఎలా చేపట్టనుందో వేచి చూడాలి..? ప్రమాదాలు ఏర్పడక ముందే పాలకులు సంబంధిత అధికారులా దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను తెలుసుకోవాలి

నిర్మల్, ప్రభాతవార్త :



సత్యశోధన చేసినటువంటి జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే గార్ల జీవిత చరిత్రపై అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే నాటిక ప్రదర్శించబడుతుందని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం రోజు సాయంత్రం 6 గంటలకు టీఎన్జీవో భవనం నిర్మల్‌లో వారి చరిత్రపై నాటిక ఉంటుందన్నారు. కావున జిల్లాలో ఉన్నటువంటి బహుజన ప్రజలందరూ కూడా హాజరై మహనీయుల చరిత్రను తెలుసుకుని సమాజంలో మనపాత్ర ఏమిటో తెలుసుకోవాలని మహనీయుల ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లాలని గురువారం రోజు తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రెస్‌మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రజా సంఘాల నాయకులు డి.రాములు, మెట్టు గంగాధర్, కె.వెంకటస్వామి, రొడ్డ గంగన్న, బేర పరమేష్, నరసింహా స్వామి, కాంబ్లే సూర్యకాంత్, మహారాజు గంగాదర్, గోల సాయన్న, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శులకు కీలక ఆదేశాలు

జైనథ్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులంతా ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విధులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉదయం, మధ్యాహ్నం వారి హాజరును నోట్‌కం ద్వారా ఆన్‌లైన్ పంపాలని సూచించింది. అలాగే రోజు వారు చేసే పనులను మధ్యాహ్నానికి పంపాలని తెలిపింది. సమ్మె విరమణ తర్వాత కొందరు కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని పిప్రి ఎత్తిపోతల పథకం బ్యాలెన్స్ పను లకు నిధులు మంజూరు చేయా లని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి విన్నవించారు. ఎమ్మె ల్యే విఠల్‌రెడ్డి ముఖ్య మంత్రి ని సచివాలయంలో కలిశారు. రైతులు కోరిన విధంగా ఎత్తిపోతల పథకం పనులు చేపట్టాలని విన్నవించారు. అలాగే నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

## స్వర్ణ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని స్వర్ణ జలాశయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. గేట్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. జలాశయం సామర్థ్యం, ఆయకట్టు, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో లీకేజీ మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. జలాశయం వరద కాలువలో ఉన్న పిచ్చి మొక్కలు చెత్తను తొలగించాలని ఆదేశించారు. ఇందులో ఇరిగేషన్ ఈఈ రామారావు తదితరులు ఉన్నారు.

## సాదాసీదాగా ముగిసిన సర్వసభ్య సమావేశం

**-శాఖల వారీగా నివేదికలు చదివిన అధికారులు**

**-మౌనంగా ఉండిపోయిన ప్రజాప్రతినిధులు**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాధాసీదాగా ముగిసింది. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పోటే శోభాబాయి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు శాఖల వారీగా నివేదికలు మండల ప్రజాప్రతినిధులకు చదివి వివరించగా, ఎంపీటీసీలు, సర్పంచులు మాత్రం అధికారులను ప్రశ్నించడంతో పాటు నిలదీయకుండా మౌనంగా ఉండి అధికారుల చదివిన నివేదికలను విన్నారు. ఈవిషయంపై విలేకరులు మండల ఎంపీటీసీ సభ్యులతో పాటు సర్పంచ్లకు అడగగా గత నాలుగు సంవత్సరాల నుంచి మండల ప్రజాప్రతినిధులు అధికారులను సమస్యల పరిష్కారం పై నిలదీసిన,ప్రశ్నించిన అధికారుల్లో ఎలాంటి మార్పులు కనిపించకపోవడంతో అధికారులను ప్రశ్నించడం కంటే మౌనంగా ఉండడమే మంచిదని పేర్కొన్నారు. గ్రామాల్లో అనేక రకాల సమస్యలు ఉన్న సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోక పోవడంతో గ్రామాల్లో ఎంపీటీసీలతో పాటు సర్పంచ్లకు ప్రజలు విలువలు ఇవ్వడం లేదని వాపోయారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీఓ పుష్పలత, ఎంపీఓ సంతోష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## కళాశాల అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



పేదలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రేఖ నాయక్ అన్నారు. గురువారం ముత్నూరర్ గ్రామంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో రెండు కోట్ల 70లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి ఇంద్రవెల్లి ఎంపీపీ పోటే శోభాబాయి సాయినాథ్‌లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ మాట్లాడారు. ప్రతి పేద విద్యార్థికి మంచి విద్యను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అంజాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్, మండల ఎంపీటీసీలు, స్వర్ణలత ఆశబాయి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారుతి డోంగ్రే, మండల కో ఆర్డినేటర్ షేక్ సుఫియన్, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణంలో నాణ్యతను పాటించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

కల్వర్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ మల్లికార్జున్ సూచించారు. గురువారం మండలంలోని ఈదుల వాడ గ్రామ పంచాయతీ గొల్లవాడ ఎస్సి కాలనీ వెళ్లే రోడ్‌లో ఉన్న కల్వర్ట్‌ను పరిశీలించారు. వర్షాకాలంకు ముందే కల్వర్ట్ పనులకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కల్వర్టు నిర్మాణంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి భీమేష్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.